తొలి ఆధునిక తెలుగు కథ శత వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా

# దీపావళి కథల పోటీ!

# రు. 15,000/- + 6,000/- బహుమతులు!

తెలుగు కథ శతవార్షికోత్సవాలు గత సంవత్సర కాలంలో ఎందరో ఎన్నో విధాలుగా తమకు తోచిన రీతిలో అంగరంగ వైభోగంగా నిర్వహించారు. పరిమితుల మేరకు 'రచన' కూడా ఆ దిశగా అడుగులు వేసింది. అంతటితో ఆగిపోకుండా భవిష్యత్తులో కూడా ఆ వరవడిని కొనసాగించాలనే తపనతో ఉంది.

## అందులో భాగమే ఈ ప్రత్యేక కథల పోటీ!

తెలుగు కథాసాహిత్యాన్ని సుసంపన్నం చేయబూనిన ప్రయత్నాలలో ఇది మరొక ముందడుగు కాగలదు. తగినంత సమయం ఇవ్వబడింది కాబట్టి కథకులందరూ ఇతోధికంగా - స్వేచ్ఛగా - కృషి సల్పి ఈ పోటీ ద్వారా మరిన్ని గొప్ప కథలను తెలుగు పాఠకులకు అందించాలన్నది మా అభిలాష!

*కథల పోటీకి సూచనలు :*

- ***కథావస్తువుని బట్టి కథ నిడివి కాబట్టి పేజీల పరిమితి లేదు.***
  *అలాగని నవలికలుగా రూపాంతరం చెందిన కథలను పోటీకి పంపరాదు.*
- ***రు. 3,000/- చొప్పున ఐదు కథలకు సమాన బహుమతులు.***
  ***వాటిలో మొదటి మూడు కథలకు రు. 3,000/-; రు. 2,000/-; రు. 1,000/- చొప్పున ప్రత్యేక బహుమతులు.***
- *కథావస్తువు ఏదైనా కావచ్చు. సమకాలీన జీవితాన్ని, మానవత్వపు విలువల్ని ప్రస్ఫుటింపజేసేవిగా ఉండాలన్నది మా అభిమతం. అలాగని కథలు కేవలం సీరియస్‌గా రాయబడాలన్నది కొలమానం కారాదు. విలువల్ని విడనాడకుండా ఆహ్లాదకరంగానూ రాయవీలుంటుంది గదా!*
- *బహుమతి పొందిన కథలు కాక, మా పరిధుల మేరకు, ప్రచురణార్హం అనుకున్న కథలు 'రచన'లో సాధారణ ప్రచురణకు అంగీకరింపబడతాయి. వాటికి ఎలాంటి నగదు పారితోషికమూ ఉండదు.*
- *అను ; ఐలీప్ ; లేఖిని; యునికోడ్ ; విజన్ - చిత్ర, మేఘన ; బరహా; శ్రీలిపి లలో టైపు చేసిన వారు సాఫ్ట్ కాపీలు సిడిలలో పంపవచ్చు - కాని హార్డ్ కాపీలు కూడా తప్పనిసరిగా పంపాలి.*
- *తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవర్లను జత చేసిన కథలు మాత్రమే, ప్రచురణకు అంగీకరింపబడని సందర్భంలో, త్రిప్పిపంపడం జరుగుతుంది.*
- *బహుమతుల నిర్ణయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.*
- *పోటీ ఫలితాలు, బహుమతులు అందజేస్తున్నవారి వివరాలు దీపావళి (నవంబర్) సంచికలో.*

*కథలు పంపాల్సిన చిరునామా :*

'రచన' ఇంటింటి పత్రిక, 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్- 500 044.

## కథలు అందాల్సిన చివరి తేదీ : 10 జూలై, 2010

సంపుటి:10
సంచిక : 3
జూన్ : 2010

# రచన ఇంటింటిపత్రిక

211

పేజీలు : 100
వెల : రూ.25/-

ముఖచిత్రం : **వేటూరి సుందరరామమూర్తి** ముఖచిత్రం : చంద్ర

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్:(అ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com :: www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : చెట్టెక్కిన బేతాళుడు
- నాయుని కృష్ణమూర్తి 14

## వేటూరికి శ్రద్ధాంజలి

కొన్ని జ్ఞాపకాలు 54
అలనాటి 'ఆంధ్రజనత' సహచరుడు
- ఎం. రాజేంద్ర 55
వేటూరివారి పాట విశేషం - కీర్తి సశేషం!
- డి. వెంకట్రామయ్య 56
శారద రాత్రుల శ్రావణ మేఘం
- పసునూరు శ్రీధర్‌బాబు 58
పెను పండువు... (కవిత)
- వేటూరి సుందరరామమూర్తి 67
'ఆంధ్రజనత' సంపాదకుడుగా వేటూరి
ప్రచురించిన కొసమెరుపు కథ - మెట్లు 68
అనగనగా ఒక మంచి కథ
శ్రీకాకుళే మహాక్షేత్రే...
- వేటూరి సుందరరామమూర్తి 71
వేటూరి తొలి రచన -
"జీవనరాగం" (నవలిక) పుస్తకం గురించి 76

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## కథలు

అనగనగా ఒక మంచి కథ
మొదటి నెల జీతం
- 'జాస్మిన్' (అను) రాచకొండ విశ్వనాథశాస్త్రి 39
అతడు...ఆమె...
- బాలి 79
కథాపీఠం కథ :: ఇంకా ఏం కావాలి?
- భారతీ జ్ఞానేశ్వర్ 84

## శీర్షికలు

ఉత్తరరచన 6
పజిలింగ్ పజిల్ - 211
నిర్వహణ : సుధామ 20
సాహితీ వైద్యం - వసుంధర 44

## సీరియల్ రచనలు

ఉల్లాసంగా....ఉత్సాహంగా....
- వసుంధర 23
నా రేడియో అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 89
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 93

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

సలహాదార్లు
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



మార్కెటింగ్
పచిపాల మార్కెటింగ్
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702
సంపాదకుడు
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
అసోసియేట్ ఎడిటర్
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

# శ్రీ వేటూరి సుందరరామమూర్తి గారికి



# శ్రద్ధాంజలి!

211

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తర రచన



Dear friend,

Your editorial remembering Dasari is excellent. I remembered the days of Rathi-radham. My eyes were wet. Good work. Congrats. I think you are the only one publisher in the literary field of our state to take up this type of unprofitable ventures. Keep it up.

Have a wonderful day,

yours sincerely

- veeren

*– యండమూరి వీరేంద్రనాథ్ (హైదరాబాద్)*

The special "Rachana" on late Sri Dasari garu looks very attractive and informative. I am eagerly looking forward to receiving the complete Patrika.

భవదీయుడు,

వంగూరి చిట్టెన్ రాజు(హ్యూస్టన్)

డియర్ శ్రీ శాయి గారూ,

మీరు పంపిన, దాసరి సుబ్రహ్మణ్యంగారిపై 'రచన' ప్రత్యేక సంచిక –మే, 2010– వివరాల పీడీఎఫ్ ఫైల్ అందింది. నిన్న సాయంత్రం నుంచి సిస్టమ్ నాకు అందుబాటులో లేదు. దీంతో వెంటనే మీకు మెయిల్ పంపలేకపోయాను. ఇది ప్రశంస అనుకోండి. కృతజ్ఞత అనుకోండి. మీతో కొన్ని మాటలు పంచుకోవాలని ఉంది.

'చందమామ' కథల మాంత్రికుడు దాసరి సుబ్రహ్మణ్యంగారు జనవరి చివరలో పోయాక ఆయనపై 'రచన' ప్రత్యేక సంచిక తీసుకురావాలనే ఆలోచనే మీకు రాకుండా ఉండి ఉంటే.. బాలసాహిత్యానికి సంబంధించినంతవరకూ ఓ గొప్ప తెలుగు పుస్తకం చరిత్రలో రికార్డుకు కూడా లేకుండా పోయేది. అందుకు 'చందమామ' అభిమానులందరూ మీకు కృతజ్ఞతలు చెప్పాలి. మీ ప్రకటన అందించిన ప్రేరణతో దాసరిగారి అభిమానులు ఒరకంగా వీరావేశంతోనే పనిచేసి, పోటీలు పడి మరీ ఆయన రచనలపై, జీవితంపై తమకు తెలిసిన సమస్త సమాచారాన్ని ప్రోది చేసి పంపారు.

'చందమామ' వైభవోజ్వల స్వర్ణయుగానికి కారణభూతులైన మహనీయులలో దాసరి గారు ఒకరు. ఆయన 1954 నుంచి 1980 వరకు విరామం లేకుండా చందమామ చరిత్రలోనే అజరామరమైన 12 ధారావాహికలను రాశారన్న విషయం కూడా దశాబ్దాల పాటు మరుగునపడింది. పత్రికకు తప్ప సిబ్బందికి, ఇన్ హౌస్ రచయితలకు ప్రాముఖ్యత కల్పించరాదన్న సంప్రదాయం 'చందమామ'ది. ఈ పాలసీ 'చందమామ'కు మేలు చేసినప్పటికీ 'చందమామ' ధారావాహికల రచయిత ఎవరో ప్రపంచానికి తెలియకుండా చేసింది. కుటుంబరావుగారే 'చందమామ'లో పేరులేని ఎడిటర్‌గా దశాబ్దాలపాటు పనిచేశారనే విషయం చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

ఇన్నాళ్లకు, ఇన్నేళ్లకు, ఇన్ని దశాబ్దాలకు... 'చందమామ'లో 54 ఏళ్లపాటు నిరవధికంగా పనిచేసిన ఓ గొప్ప మనిషి జీవిత, కథాసాహిత్య వివరాలు 'రచన' పత్రిక ద్వారా, కేవలం మీ ద్వారా ప్రపంచం ముందుకు వస్తున్నాయి. సమస్త 'చందమామ' అభిమానుల తరపున మీకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనలు తెలుపుతున్నాను.

ప్రత్యేక సంచిక నిడివి పెరగడం, ఊహించిన దానికంటే సమాచారం ఎక్కువగా పోగుపడటం వంటి కారణాలతో రచన ఏప్రిల్ సంచిక ముద్రణను పక్కనపెట్టి కూడా మీరు దాసరి గారిపై ప్రత్యేక సంచిక కోసం తీవ్ర కృషి చేశారు. ఒక నెల పత్రిక ముద్రణ నిలిచిపోయినా ఫర్వాలేదనే తెగింపే ఓ సాహసోపేత నిర్ణయం. 1998లో 'చందమామ' తాత్కాలిక అజ్ఞాతవాసం చేయవలసి వచ్చినప్పుడు తగిలిన దెబ్బనుంచి 'చందమామ' ఇప్పటికీ కోలుకోలేదు.

అందుకే మీ నిర్ణయం సాహసోపేతమైనది. దశాబ్దాలుగా తెలుగు వారి సాంస్కృతిక రాయబారిగా పనిచేసిన, చేస్తున్న 'చందమామ' పత్రికపై అభిమానం, మమకారం హృదయంలో నిలుపుకున్నారు కాబట్టే మీరు ఇంత తెగింపుకు సిద్ధపడ్డారు. చంపి –చందమామ పిచ్చోళ్లు లేదా ప్రియులు– లలో ప్రధమస్థానం మీదే అని గతంలో త్రివిక్రమ్‌గారు ఓ సందర్భంలో అన్నారు. ఈ రకంగా కూడా అది నిజమైంది.

'చందమామ' చరిత్రకు తన ధారావాహికల ద్వారా మెరుగులు దిద్దిన గొప్ప మనిషికి 'రచన' పత్రిక ప్రత్యేక సంచిక నీరాజనం

పలుకుతోంది. బహుశా దాసరిగారికి ఇంతకు మించిన నివాళి మరొకటి ఉంటుందని నేననుకోవడం లేదు. ఇందుకు సంబంధించిన మొత్తం ఘనత మీదే అని మనస్ఫూర్తిగా చెబుతున్నా.

ఈ హారీ పోటర్లూ, అవతార్‌ల గురించి ప్రపంచానికి తెలీని రోజుల్లో 'చందమామ' ధారావాహికల ద్వారా కోట్లాది మంది భారతీయ పిల్లలను, పెద్దలను జానపద మంత్ర నగరి సరిహద్దుల్లో ఓలలాడించిన గొప్ప కథకులు దాసరిగారు. దశాబ్దాలుగా మరుగున పడిన ఈయన మేటి కృషిని, తెరవెనుక నేపథ్యాన్ని రచన ప్రత్యేక సంచిక – మే, 2010 – ద్వారా ప్రపంచం తెలుసుకోనుంది.

'చందమామ' రచయిత రాసిన అన్ని ధారావాహికల పరిచయాలను, ఇతర వివరాలను ఒకే చోట చదివే అవకాశాన్ని 'చందమామ' అభిమానులకు, పాఠకులకు కల్పించడం 'రచన' పత్రిక వల్లే సాధ్యపడింది. 'మాకూ ఓ ప్రపంచ స్థాయి కథా రచయిత ఉన్నాడు' అని జబ్బలు చరిచి మరీ తెలుగువాళ్లు చెప్పుకునేలా సాగించిన ఓ అద్భుత కృషికి గాను మీరు గత రెండు నెలలుగా అలుపెరుగకుండా శ్రమించారు.

మీ సంకల్పబలం విజయవంతం కావాలని, ప్రతి 'చందమామ' అభిమాని, పాఠకులు, జానపద కథల ప్రేమికులు ఈ ప్రత్యేక సంచికను అపురూపంగా దాచుకుంటారని ఆశిస్తున్నాను.

ప్రపంచంలోని 'చందమామ' ప్రేమికులందరి అభిమానం మీపై కురవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ..

– కె. రాజశేఖర రాజు (చెన్నయ్)
చందమామ

దాసరి సుబ్రహ్మణ్యంగారి ప్రత్యేక సంచిక వివరాలతో మీరు పంపిన మెయిల్ ఇప్పుడే చూశాను. సంచిక ఎంత సరస గంభీరంగా ఉందో తెలుగు జానపద సాహితీ సార్వభౌముడనదగ్గ దాసరిగారి మీద ప్రత్యేక సంచిక తీసుకు రావాలని పట్టుదలగా మీరు చేసిన కృషి అంత కంటే స్వారస్యంగా ఉంది. ఈ విషయాన్ని నా కంటే శ్రీ రాజశేఖర రాజుగారు చాలా బాగా చెప్పారు. ఏమైనా 'చందమామ' పత్రికను సాహిత్యా కాశంలో పున్నమి జాబిలిగా తీర్చిదిద్దిన మూలవిరాట్టు దాసరి గారికి సరైన నివాళి సమర్పించిన ఘనత మీకే చెందుతుంది. అందుకు నా మనపూర్వకమైన అభినందనలు. దాదాపు నలభై ఏళ్లుగా 'చందమామకు అభిమానినైన నన్ను కూడా మీరు తలపెట్టిన సాహితీ యజ్ఞంలో భాగస్వామిని చేసినందుకు కృతజ్ఞతలు. శుభాకాంక్షలతో ......

– *గాయత్రి (విశాఖపట్నం)*

రాజసేఖరరాజుగారన్నట్లు మీ కృషి అభినందనీయం..

'బాల' పత్రికలూ పదిలపరచుకోలేకపోయిన నాలాంటి వాళ్ళ కోసం బాల విహంగ వీక్షణ సంపుటి ప్రచురించడమే

మీరు చేసిన మహోపకారం. అభినందనలతో ,

– అప్పారావు. యమ్మి – సురేఖ *(రాజమండ్రి)*

Mr. Raju has put it very well and perhaps there cannot be much to add.

Thanks for a great effort.

sincerely,

- *Kodavatiganti Rohiniprasad (USA)*

Please ensure good paper, so that we can read, re-read and preserve.

- *Purna Chandra Rao Malapaka (Hyderabad)*

Meeru veluvaristunna Rachana Pratyeka sanchika oka Chaaritraka nidhigaa nilichipotundi. Raja Sekhara Raju garu cheppinatlu chirasmaraneeyaalu.

- *Sudhama (Hyderabad)*

'రచన' మే నెల ప్రత్యేక సంచిక వెబ్ పేజీలు ఎంతో బావున్నాయి! చిత్రా విశ్వరూపం ప్రదర్శించి చిత్రించిన పేజీ నిడివి వర్ణచిత్రాన్ని ముఖచిత్రంగా ఇవ్వటం అద్భుతంగా అమరింది.

తెలుగు పాఠకలోకాన్ని అపూర్వ జానపద కథా వీధుల్లో విహరింపజేసిన అపురూప రచయిత దాసరి సుబ్రహ్మణ్యంగారికి ఇంత గొప్ప నివాళి మీరు మాత్రమే ఇవ్వగలిగారు! మీ కృషినీ, తపననూ ఎంత శ్లాఘించినా సరిపోదు. మీకు మన: పూర్వక అభినందనలూ, ధన్యవాదాలూ!

ఈ ప్రత్యేక సంచికపై రాజశేఖర రాజుగారి స్పందన ఎంతో హృద్యంగా ఉంది. 'చందమామ' ప్రియుల, దాసరి సుబ్రహ్మణ్యంగారి అభిమానుల హృదయాల్లోని భావాలను ఏకం చేసి ఆయన తన అక్షరాల్లో ప్రతిఫలించారు!

– *వేణు (హైదరాబాదు)*

Meeru annatlu gaane ivaala post lo 'Rachana' andindi. Simply Adbhutam!
Chandamama priyulaku amoolyamaina chaaritraka nidhi ee sanchika.

Nenu saitam Bhaagaswamy nainanduku paramaa-nandamgaa vundi.
Thanks and Congrats!

*- Sudhama (Hyderabad)*

'రచన' సోమవారమే చేరింది. నేను ఉహించినదానికంటే అద్భుతంగా వుంది. ధన్యవాదాలు.

*- వెంకట అప్పారావు (Surekha) (రాజమండ్రి)*

మీరు మెయిల్ ఇచ్చినట్టు దాసరి ప్రత్యేక సంచిక రాలేదుగాని నాకెంతో ప్రాణమైన బాపు బొమ్మల కథలు పుస్తకం, 'రచన' పత్రిక, మరో పుస్తకంతో సహా నిన్ననే – అంటే సోమవారం నాడు – వచ్చి చేరాయి.

మీరు బాపురమణల షష్టిపూర్తి సందర్భంగా ఏదో పుస్తకాన్ని రూపొందించారని ఎక్కడో చదివానుగాని చూడలేదు. ఇప్పుడు దాన్ని చూసి మహదానంద పడ్డాను. ఆ అపురూప రసవాహిని రూపకల్పన కోసం మీరు చేసిన కృషి తెలుసుకుని అబ్బురపడ్డాను. బాపురమణల స్నేహ చందనాలందుకొన్న మీకు నా అభినందనలు. వెనకటి తరానికి చెందిన మహానుభావులైన రచయితల పట్ల మీకున్న భక్తిప్రపత్తులకి మరోసారి నా జోహార్లు.

ఇక ఇప్పుడు చెబితే అవకాశవాదంగా అనుకుంటారేమోగాని 'రచన' నాకు మొదటినించీ నచ్చిన పత్రిక. 'పూర్వపు ఆంధ్ర పత్రికలా ఉంది' అనుకునేదాన్ని. 'రచన'ను ఇలాగే ఉండనివ్వండి... ఈ కాలంలోకి దింపెయ్యకండి. మాలాంటి అభిమానులకేమీ కొదవ ఉండదు గనక 'రచన' వెయ్యేళ్లు చిరంజీవిగా వర్ధిల్లుతుంది. కృతజ్ఞతలతో

I got the Rachana special Issue yesterday and started exploring it. Not yet completed. Anyway...Its so a SPECIAL ONE and I thank you verymuch for that.

Sincerely

*- గాయత్రి (విశాఖపట్నం)*

'రచన' శాయిగారికి,

నమస్కారం (ఆంధ్రాలో 'సాయి' కాని 'శాయి' మీరొక్కరే అనుకుంటాను).

'రచన' పత్రికకు నేను చాలాకాలంగా దూరమైనా, మళ్ళీ 'చందమామ' పత్రిక్కి సంబంధించిన ఒక గొప్ప రచయితను (ఆయన దాసరి సుబ్రహ్మణ్యంగారని ఇప్పుడే తెలిసింది) గురించి మీరేదో ప్రత్యేక సంచిక వేశారని తెలిసి (రామవరపు గణేశ్వర రావుగారు ఫార్వర్డ్ చేసిన మెయిల్ ద్వారా) మళ్ళీ మీ దగ్గర కొచ్చాను.

ఈ 'రచన' ప్రత్యేక సంచిక గురించి మీరు పడ్డ కష్టం బాగా తెలిసొచ్చింది. ఒక పత్రిక గురించి మరొక పత్రికలో ఊసే లేని (ఈసు తప్ప) తెలుగు పత్రికా లోకంలో ఇలాంటి ప్రయోగం జరగటం ఇదే మొదలనుకుంటాను. పిల్లలను, పెద్దలను 'చందమామ' ద్వారా కొన్ని దశాబ్దాలపాటు అలరించిన దాసరి సుబ్రహ్మణ్యంగారి వంటి అద్భుత అజ్ఞాత రచయిత గురించి తెలుగు పాఠకలోకానికి 'చాటి' చెప్పాలన్న మీ తపనకు జోహార్లు. తీగ లాగితే, డొంకంతా కదిలినట్లు (అలా కదిలించటం అంత తేలికపని కాదని తెలుసు), 'చందమామ' తో సంపర్కమున్న ఎంతోమందిని కదిలించి అచిరకాలంలో వారి దగ్గర నుంచి ఎన్నో అనుభవాలను పోగుచేసి, వాటిని ఏర్చి, కూర్చి ఒక ప్రత్యేక సంచిక రూపంలో మా ముందుంచిన మీ కృషి అభినందనీయం.

యునెస్కో వారు ప్రపంచంలోని కొన్ని పురాతన కట్టడాలను ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటిస్తుంటారు. పత్రికలకు సంబంధించి అలాంటి విధానమేదైనా ఉంటే, 'చందమామ'కు ఆ గౌరవం దక్కాలి. ఇన్ని భాషల్లో ప్రచురింపబడే 'చందమామ' మన తెలుగువాళ్ళ సృష్టి అనుకున్నప్పుడు చాలా గర్వంగా ఉంటుంది.

నేను 'చందమామ' లోని అన్ని సీరియళ్ళూ చదవకపోయినా, దాసరి వారి 'భల్లూక మాంత్రికుడు' మాత్రం చిన్నప్పుడు చదివాను. అది మొత్తం బైండు చేసిన కాపీ కూడా మా ఇంట్లో ఉండేది. వరంగల్ జిల్లాలోని ఒక చిన్న గ్రామంలో ఉండే మేము (నేను, మా చెల్లెలు) సెలవుల్లో ఖమ్మంలోని మా మేనత్తగారింటికి వెళ్ళినప్పుడు, వాళ్ళమ్మాయి దగ్గర 'చందమామ' చూసేవాళ్ళం. రంగులతో తళతళలాడే కొత్త కాపీని ముట్టుకుంటేనే జన్మ ధన్యమైనట్టు ఉండేది. జానపద సీరియల్ కింద రచయిత పేరు స్థానంలో 'చందమామ' అని ఉండేది కనుక, అసలు రచయిత పేరు తెలిసేది కాదు. కొ.కు గారివంటి గొప్ప రచయిత కూడా 'చందమామ'లో పనిచేశారని చాలాకాలానికి తెలిసి అలాంటి పత్రికను చదవగలిగినందుకు గర్వంగా అనిపించింది. నేను డిల్లీలో ఉద్యోగంలో చేరిన తర్వాత కన్నడ, తమిళ, మళయాళ చందమామలు కొని ఆ భాషలు కొంతవరకూ నేర్చుకున్నాను.

ఈ 'రచన' ప్రత్యేక సంచిక చదవకపోయి ఉంటే, దాసరి సుబ్రహ్మణ్యంగారి వంటి గొప్ప రచయిత గురించి నాకు తెలిసి ఉండేది కాదు. ఆయన గురించి ప్రముఖులందరూ రాసిన వ్యాసాలు ఎంతో అపురూపంగా ఉన్నాయి. ఆ కథలను ఎంతగానో మెచ్చుకుని ఆసక్తిగా చదివిన మేము ఆ రచయిత ఎవరో ఇంతకాలంగా తెలుసుకునేందుకు ప్రయత్నించనందుకు ఎంతో

సిగ్గుగా కూడా ఉంది. ఇంతకాలంగా 'రచన'కు దూరంగా ఉండటంవల్ల ఇంకా ఇటువంటి ఎంతెంత విలువైన సమాచారం కోల్పోయానో అని బాధపడుతున్నాను. చిన్నప్పుడు ఇలాంటి అద్భుతమైన సీరియళ్ళు 'చందమామ'లో చదివినందువల్లనేమో, కొందరు రాసినట్టు, హారీ పాటర్ నవలలుగాని, 'అవతార్' వంటి సినిమాలుగాని పెద్ద అద్భుతాలని అనిపించలేదు. వీలైనంతవరకూ పాత చందమామలన్నీ కొనేసి ఇంట్లో ఒక ర్యాక్‌లో పెట్టేస్తే, పిల్లలు టి.వి. వైపు కన్నెత్తి కూడా చూడరను కుంటాను.

పిల్లలకు మెదడు ఒక్కటే కాదు, మనసూ ఉంటుందని గ్రహించకుండా వాళ్ళను 'చదువుల *యంత్రాలు*'గా మారుస్తున్న మన ప్రస్తుత విద్యవిధానమంటే నాకు మొదటినుంచీ అసహ్యమే. వాళ్ళను మరింత అసహ్యకరమైన వినోద (?) కార్యక్రమాలకు బలికావించే టి.వి. చానెల్సు అన్నా, ఇప్పటి సినిమాలన్నా నాకు మరింత అయిష్టం. నాకే కనుక విద్యావిధానాన్ని నిర్ణయించే అధికారమిస్తే, నెలకో రోజు 'చందమామ' చదివే పీరియడ్ పెడతాను. మార్కులతో పనిలేకుండా, వాళ్లకు కొన్ని పాఠ్య అంశాలు ప్రవేశాపెడతాను. మంచి పుస్తకాలు చదివిస్తాను. మంచి చలన చిత్రాలు చూపిస్తాను. పరీక్షలకు బదులు వాటిగురించి చర్చ పెడతాను. జ్ఞానంతోపాటు పిల్లల్లో మనసూ, బుద్ధీ కూడా వికసించాలి. అప్పుడే వాళ్లకు పరిపూర్ణ వ్యక్తిత్వం వస్తుంది. ఏ చదువు చదివితే ఎంత సంపాదించవచ్చు అనే పద్ధతిలోనే నడుస్తోంది మన ప్రస్తుత విద్యావిధానం. ఇది ఎటు వెళ్లి ఎటు తేలుతుందో అర్థం కాకుండా ఉంది. భాష, సాహిత్యం, కళలు అనేవి ఉపయోగంలేని వ్యాపకాలు అనే ధోరణి బాగా ప్రబలుతోంది. ఇది ముందు తరాలకు చాలా ప్రమాదం.

ఎన్నో వ్యాపార ఒడిదుడుకులను తట్టుకుని 'రచన' వంటి ఉత్తమాభిరుచులుగల పత్రికను ఇంతకాలంగా నిర్వహిస్తున్నందుకు మీకెలా అభినందనలు తెలియజేయాలో తెలియటంలేదు. త్వరలో మళ్ళీ 'రచన'కు చందా కడతాను. మరెందరో దాసరి సుబ్రహ్మణ్యం గారి వంటి అజ్ఞాత రచయితలు తెలుగు సాహిత్య లోకంలో ఉండవచ్చు. అటువంటి వారిని కూడా వెలుగులోకి తెస్తారని ఆశిస్తాను.

– మేడేపల్లి శేషు *(కొత్త ఢిల్లీ)*

'రచన'లో 'చందమామ' విశేషాలను ఇంత కాలానికి చదవడం నిజంగా అద్భుతంగా అనిపించింది. అవన్నీ నేను బాపట్లలో మీ ఇంట్లోనే వసారాలో కూర్చుని చదివాను. మా అబ్బాయికి ఆ కథలన్నీ చెపుతూ ముద్దుగా వాటిలోని పేర్లతో పిలుస్తుంటాను. నిజంగా వాటిని చదవగలగడం నా అదృష్టం. మీకు నా కృతజ్ఞతలు.

– రాధమ్మ

మీరు రిజిస్టర్డ్ పోస్టులో భద్రంగా పంపిన 'రచన'లు క్షేమంగా నా చేతికి అందాయి. ధన్యవాదాలు. బాపురమణల ఉద్గ్రంథం, శారద గురించిన పుస్తకం కూడా పంపడం అనుకోని ఆనందం!

ఒక కాపీ మా అత్తగారికి (బెడదకోట పద్మావతి) పంపాను. అయితే ఆవిడకు రెగ్యులర్‌గా 'రచన' ఇచ్చే న్యూస్ పేపర్ వాడు కూడా అప్పటికే ఇచ్చాడట.

దాసరి సుబ్రహ్మణ్యంగారి మీద అభిమానుల అభిమానం ఇలా వెల్లువెత్తడం బాగానే ఉన్నా, లక్ష్మీగాయత్రిగారి వ్యాసంలో ఒకచోట బ్రాకెట్లో మీరు రాసిన వాక్యాలు చాలాసేపు వెంటా డాయి. ఆయన విజయవాడలో విశ్రాంత జీవితం గడుపుతు న్నారని తెల్సి ఆయనని ఒకసారి పరామర్శించాలని ఎంతమంది అనుకున్నారు మనలో? అనిపించింది.

వేణుగారు ఆయన్ని ఇంటర్వ్యూ చేశానని నాకు చెప్పినపుడు ఎంతో సంభ్రమ పడి "ఆయన ఎలా వుంటారు? చేతి రాత చూపించండి. ఏం మాట్లాడారు?" అని ప్రశ్నలు వేశాను కానీ 'విజయవాడలోనే ఉన్నారా? అయితే ఒకసారి కలవాల్సిందే' అని పరిగెత్తుకువెళ్ళలేదు నేను కూడా! మా పుట్టిల్లు నరసరావు పేటకి విజయవాడ గట్టిగా అరవై కిలోమీటర్లు. పైగా అక్కడికి వెళ్ళినపుడల్లా లెనిన్ సెంటర్లో పాత పుస్తకాలు కొనాలని విజయవాడకు వెళ్తూనే ఉంటాను. దాసరిగారు అక్కడ ఉన్నారని తెలిసినపుడు వెంటనే వెళ్ళాలని అనుకోకపోవడానికి కారణం బహుశా ఆయన ఇంతత్వరగా కాలం చేస్తారని ఊహించక పోవడం కావొచ్చు.

ఇన్ని లక్షల మందిని ఉర్రూతలూగించిన వ్యక్తి పరమ సాధారణ వ్యక్తిగా దాదాపు అజ్ఞాతంగా ఎటువంటి పటాటోపాలు లేకుండా జీవించడం 'రచన'లో చెప్పినట్లు చారిత్రాత్మక అంశమే!

అందరి వ్యాసాలూ, ఆయన చేతి రాత ఉత్తరాలూ చదివాక ఒకరకమైన దిగులు ఆవహించింది.

అందరూ బ్లాగు ముఖంగా 'రచన' గురించి రాసినపుడు నేను ఊర్లో లేను. అందుకే ఆలస్యంగా అక్కడ వ్యాఖ్య రాయడం కంటే మీకు వ్యక్తిగత లేఖ రాయడం మంచిదనిపించింది.

ఈ సంచిక వల్ల నాకు మరో లాభం కల్గింది. మా తోటికోడలు శ్రీమతి వాత్సల్య వద్ద 1977 నుంచి 1986 మధ్యలోని దాదాపు 100 చందమామలు ఉన్నాయట విజయవాడలో వాళ్ళ పుట్టింట్లో! ఆమె ఈ సంచిక చదివి కళ్ళనీళ్ళు పెట్టుకుంది. చందమామ

అంటే ప్రాణమిచ్చే తాను ఆ చందమామలు ఏం చేయాలో, ఎవరికివ్వాలో తెలీక పెట్టెలో ఉంచిందట. ఆమె వచ్చేవారం విజయవాడ వెళ్తున్నారు. ఆ సంచికలు క్షేమంగా అక్కడ ఇంకా ఉంటే అవి నాకు సంప్రాప్తిస్తాయి. ఇప్పటికే నా వద్ద 110 చందమామలు ఉన్నాయి. అవి క్షేమంగా నా వద్దకు చేరాక రాజశేఖర్ రాజుగారికి రాస్తే ఎంతో సంతోషిస్తారు.

– సుజాత *(హైదరాబాదు)*

మే (2010) 'రచన'లో 'చందమామ'ని అద్భుతంగా అద్దం పట్టారు. అందులో నా అభిమాన 'చందమామ' రచయితలు మాచిరాజు కామేశ్వరరావు, వసుంధరగార్ల వ్యాసాలు చూసి ఆనందించాను. బూర్లె నాగేశ్వరరావుగారని మరో రచయిత వ్యాసం కనిపించలేదు.

దా.సు., చిత్ర, శంకర్ గార్లని చూడకపోయినా వారి ఛాయాచిత్రాలైనా, ఇన్ని సంవత్సరాల తరవాతైనా, చూడగలిగాం. దా.సు.గారిని అనుకరిస్తూ వ్రాయబోయిన నవల పూర్తిచేయలేక పోతున్నాను.

'ఆకలి వేస్తే అమ్మనేమని అడుగుతావ్?' అనే పిల్లిపిల్ల కథ, వాక్శుద్ధి కథ, లాగూ దెయ్యం కథ, అల్లుడికి చక్కిలాలు ముంచు కోడానికి పక్కింటి నుంచి పాలు అప్పు తెచ్చుకొన్న అత్త కథ, ఇంట్లో సుత్తి ఉన్నా అది అరిగిపోతోందని పక్కింటికి సుత్తి అప్పుకు వెళ్లిన కథ (తన లాబ్‌లో ఎక్విప్‌మెంట్ ఉన్నా పాడైపోతుందని తన స్టూడెంట్స్‌ని పక్క లాబ్‌కి పంపిన ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడితో నాకు పరిచయం ఉంది) – ఇంకా చాలా ఒకపేజీ కథలు – నాకు గుర్తున్నాయి.

ఆస్ట్రేలియాకి తీసుకువెళ్లిన ఇంగ్లీషు 'చందమామ'ల బైండ్లు అక్కడి పిల్లలు (Clayton Govt. School, Melbourne) చదువుకోడానికి వదిలేసి వచ్చిన మా అమ్మాయిల బెంగ ; చిన్నప్పుడు శ్రీ వార్తకవి పట్టాభి రామారావు (మాజీ ఛీఫ్ సెక్రటరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఇంటి నుంచి తెలుగు 'చందమామ'లు తెచ్చి – 1950లో కాకినాడలో – చదివిన నా ఉత్సాహం మరవలేనివి.

అదే సంవత్సరం 'చందమామ'కు నేను పంపి అచ్చవని నా కథలు – దాని వలన నాకు కలిగిన బాధ ఈనాటికీ తీరని లోటు ; 1978లో నా కథ ఎందుకు ప్రచురణకు స్వీకరించలేదో తెలియచేస్తూ కొ.కు. స్వదస్తూరీతో వ్రాసిన లేఖ ఇచ్చిన ఆనందం – నాకు 'చందమామ'తో ఉన్న అనుబంధం!

– కవన శర్మ *(బెంగుళూరు)*

శ్రీ దాసరి సుబ్రహ్మణ్యం స్మృతి సంచిక అందింది. ఇప్పటిలా ఇంటర్నెట్, టీవీలు, సీడీ డీవీడీ లలో సినిమాలు అందుబాటులో లేని ఆ రోజుల్లో, వేసవి సెలవుల్లో, బైండ్ చేసి దాచిపెట్టుకున్న చందమామ సీరియల్స్ మళ్ళీ మళ్ళీ చదువుతూ నేను నా తమ్ముడు, కేవలం 'సంతకం'గా పరిచయమైనా చిత్రకారులు, ఎవరీ అజ్ఞాత రచయిత(లు)? అని ఆశ్చర్యపోతూ గడిపిన మధుర క్షణాలు జ్ఞాపకం వచ్చాయి. ఇన్ని గొప్ప కథల రచయిత ఒక్కరే అని తెలిసి ఆశ్చర్య పోయాము. అటువంటి కళాకారులు, కథాకారుల గురించి ఎన్నో మాకు తెలియని విశేషాలను తెలిపారు. ధన్యవాదాలు. ఈ కళాఖండం పీ.హెచ్డీ డిగ్రీకి అర్హతకలది అనిపిస్తున్నది. నిష్ణాతులైన చందమామ చిత్రకారులు ఏ డ్రాయింగ్ పేపర్, ఇంకు, పెన్నులు, కుంచెలు, రంగులు, వాడేవారు? ఏ సైజులో ఈ బొమ్మలు చిత్రించేవారు వంటి సమాచారం తెలుసుకోవాలనే కుతూహలం కలుగుతోంది. వచ్చే రోజుల్లో, మన 'రచన'లో ఈ వివరాలు సేకరించి ఎవరైనా మహాత్ములు అందజేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నాం! మీ ఈ ప్రయత్నం హర్షణీయం!!

ఇట్లు,

రచనాభిమాని

– డా. అల్లాడి మోహన్ *(తిరుపతి)*

దాసరిగారికి నివాళి నిచ్చిన తాజా సంచికకి హృదయ పూర్వక ధన్యవాదములు. 69 లో పుట్టిన నాకు 73 నుంచి ఇంచుమించు 85 దాక చందమామే ప్రపంచ జ్ఞానం ఇచ్చింది. ఆ పేర్లు, బొమ్మలు నన్ను 30 ఏళ్ళు వెనక్కి తీసుకు వెళ్ళాయి. దాసరిగారు, చిత్రగారు, వపాగారి బొమ్మలు మరువలేని జ్ఞాపకాలు.

– ఎ.రమాకళ్యాణ్ *(తిరుచిరాపల్లి)*

'రచన' – మే 2010 చేరింది. చాలా సంతోషం.

దాసరి సుబ్రహ్మణ్యంగారి కృషి గురించి ఇంతకు ముందు నాకు ఎక్కువ తెలియదు. మీ ప్రత్యేక సంచిక చదివి చాలా విషయాలు తెలుసుకున్నాను; ఆనందించాను. అభినందనలతో...

– కడియాల రామామోహనరాయ్ *(గుంటూరు)*

'మే' నెల 'రచన' చూశాక రాయకుండా ఉండలేక రాస్తున్నా నండీ! మమ్మల్ని మీరు టైమ్ మెషీన్‌లో ఎక్కించి, మా బాల్యంలోకి రవాణా చేసినట్టు ఫీలయ్యాను. మీ కృషి శాఘనీయం అండీ! ఒక్కో నెల మీరు వెలువరిస్తున్న ప్రత్యేక సంచికలు, ఆయా రచయితలకి మీరర్పిస్తున్న ఘన నివాళీ ఎంతో ముచ్చటగా అన్పిస్తోంది.

తల్చుకుంటే యిప్పుడు బాధగా వుంది. ఎంతో శ్రద్ధగా క్రమపద్ధతిలో కలెక్ట్ చేసి దాచిన బైండింగ్స్ అన్నీ పోయినాయి. ఇప్పుడు కూడా జయనగర్ ఫోర్త్ బ్లాక్‌లో ఒకే ఒక తెలుగు పత్రికలు తెప్పించే బుక్‌స్టాల్‌కి వెళ్ళినప్పుడల్లా 'చందమామ'




'రచన' మే సంచికలో

శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంగారి

తాలూకు అనేకానేక (మాకు తెలియనివి కూడా)

విషయాలనూ, ఆయన రచనల పరిచయాలనూ

రాసి తెలుగు వారందరికీ

తెలియజెప్పిన వారందరికీ పేరుపేరునా

మా కృతజ్ఞతాభివందనాలు!

ఇట్లు

***దాసరి కుటుంబ సభ్యులు***

కొనడం మానలేదు. కాని అందులో కథల కన్నా వేరే శీర్షికలే ఎక్కువగా వుంటున్నాయి.

'చందమామ'లో వచ్చే సీరియల్స్‌కి క్రింద 'చందమామ' అని వుండేది. వాటి సృష్టికర్త శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంగారని చాలా ఆలస్యంగా – మీ పత్రిక ద్వారా తెలిసింది. చాలా సంతోషమండీ! ఇలాగే ఎన్నో ప్రత్యేక సంచికల కోసం ఎదురు చూస్తుంటాము. అందుకుగాను మీకు భగవంతుడు ఆయురారోగ్య సంపత్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

ఒక చిన్న సూచన –

ఈసారి మీ పత్రిక మా చేతికి వచ్చేసరికి, పైన కవర్ నామరూపాలు లేకుండా పాడైపోయింది. పుణ్యానికి పత్రిక చెక్కుచెదరలేదు. అదే సంతోషం! నాకు హర్యానా నుండి చెన్నై నుండి రెండు స్పిరుచ్యువల్ మంత్లీస్ వస్తాయి. వారు ప్లాస్టిక్ జాకెట్‌లో పంపుతారు. అటువంటి వ్యవస్థ 'రచన'కి సులభమేనా?

ఈ మధ్య పత్రికలో ప్రింట్ కూడా బావుంటున్నది. దాచుకునేలా వుండే పుస్తకాలు పాడుకాకూడదని నా అభిప్రాయం. ఇలా రాశానని అన్యధా భావించరు కదూ? మరి వుంటానండీ!

మీ అభిమాన పాఠకురాలు

– నగనూరు జ్యోతిర్మయి (బెంగుళూరు)

*(మీ అభిమానానికి కృతజ్ఞతలు. సంచిక బరువు(350 గ్రాములు)కు తగినంత దళసరి కవరు చేయించే సావకాశం లేకపోయింది. అదీకాక ఖరీదెక్కువ కూడానూ! ప్లాస్టిక్ జాకెట్‌ల మీద చిరునామా లేబిల్స్, స్టాంపులు అంటించడం కుదరదు. ఆ కారణంగా అది సాధ్యం కాదు. – సంపాదకుడు)*

దాసరి సుబ్రహ్మణ్యంగారి సంచిక చదువుతూంటే చిన్న పాపాయినైపోయి 'చందమామ' కథల్లోకి వెళ్లిపోయాను. ఎంత గొప్ప వాళ్లు మన మధ్య వుండేవారు? వున్నారు కూడా..... చల్లగాలిలా అనుభవమే కానీ గ్యాపకంగా మిగలని పిచ్చి కాలంలో బ్రతుకుతున్నాము. 'రచన' పుణ్యమా అని మరొక్కసారి ఆ సౌగంధిక అనుభవం కలిగింది. థాంక్యూ సోమచ్....

నిరంతరం ఇలా మంచి పనులు, గొప్ప జ్ఞాపకాలు మాకు మిగులుస్తూ ఉండాలని కోరుకుంటూ....

– జలంధర (చెన్నయ్)

మే 2010 సంచిక దాసరి సుబ్రహ్మణ్యంగారికి నివాళి సంచికగా తీసుకురావడం మీ గొప్ప అభిరుచికి నిదర్శనం. ఇది 'చందమామ' చరిత్ర చెప్పే సంచిక కూడ. దాసరివారి 12 సీరియళ్ల చరిత్ర. రంగుల బొమ్మలతో ఒకే వాల్యూమ్‌గా ఆ సీరియళ్లు వస్తే – మహద్భాగ్యమే! ఆ రోజుల్లో ఎగబడి చదివే వాళ్లం. నా చిన్నతనం గుర్తుకొచ్చింది.

దాచుకుని మళ్లీ మళ్లీ చూడవలసిన సంచిక. గాఢ అభినందనలు!

– ఇంద్రగంటి శ్రీకాంతశర్మ (సికింద్రాబాద్)

నేను 'రచన'కు నిత్యపాఠకురాలిని. అనేక సంవత్సరాలుగా చందాదారును. ఏ నెల ఐనా సంచిక అందడం ఆలస్యం ఐతే తపనపడుతూ ఉంటాను. ఏప్రిల్ నెల సంచిక రాలేదని మీకు ఫోను చేశాను కూడా!

మే సంచిక చేతికి అందగానే ఒక్కసారిగా ఆశ్చర్యానందాలు ముప్పిరిగొన్నాయి. ఒక 'టైమ్ మెషీన్'లో కూర్చుని గతంలోకి చల్లగా, మెత్తగా ప్రయాణించిన అనుభూతి కలిగింది. నా చిన్నతనంలో 'చందమామ'కు నిత్యచందాదారును. కాలేజిలోకి ప్రవేశించేవరకు ఈ అలవాటు కొనసాగింది. ఇప్పటికి కూడా 'చందమామ' సంచిక కనబడితే చదవక మానను. మీరు ఈ మే సంచిక 'రచన' తీసుకువచ్చి మాబోటి వారికి మహోపకారం చేశారు.

దాసరి సుబ్రహ్మణ్యంగారి ధారావాహికలు ఏ హేరీ పోటర్ నవలలకూ తీసిపోవు. నిజానికి ఇవి ఇంగ్లీషులో నవలలుగా వచ్చిఉన్నట్లయితే నేటి హేరీ పోటర్ నవలల కంటే అధికంగా అమ్ముడుపోయి ఉండేవేమో! ఎందుకంటే వాటికి శ్రీ చిత్రాగారి బొమ్మల కొలువు అదనపు ఆకర్షణ కదా!

మీరు వాహిని బుక్ ట్రస్ట్ ద్వారా 'బాల'ను మాకు అందించినట్లుగానే ఈ 'చందమామ' సీరియళ్లను అందించే ప్రయత్నం చేస్తే మావంటి పాఠకులమందరము వాటిని కొని అపురూపంగా దాచుకుంటాము – మనుమలకు, మనుమరాండ్రకు వినిపిస్తాము!

కాలంలో వెనక్కి ప్రయాణం చేయించి, కలల ప్రపంచంలో బాలల ఊహాలోకంలో విహరింపజేసి Rejuvenate చేయగల శక్తి వాటికి ఉంది. ఈ విషయంలో మీమీదే ఆశలు నిలుపుకున్నాం.

*– ఆదుర్తి విజయామూర్తి (విశాఖపట్నం)*

శ్రీ డి.వెంకట్రామయ్యగారి ప్రత్యేక సంచిక ఫిబ్రవరి 'రచన' చాలా బాగున్నది. *"ఆకాశవాణి – వార్తలు చదువుతున్నది డి.వెంకట్రామయ్య"* అనే కంఠం నా చిన్నతనాన అపుడపుడూ వినేవాళ్ళం. ఈ కార్మికుల కార్యక్రమం రాంబాబు ఒక మంచి రచయిత కూడా అని తెలిసి అబ్బురపడ్డాను. బాగా చదివే అలవాటు ఉన్నప్పటికీ ఆయన రచనల గూర్చి మాకు తెలియకపోవడం దురదృష్టమే. వెంకట్రామయ్యగారితో మీలాంటివారి సాన్నిహిత్యం ద్వారా ఆయన గొప్పదనం, ఆయనలోని వివిధ రూపాలను తెలుసుకొనే అవకాశం మన 'రచన' ద్వారా కలగడం ఎంతో ముదావహం. మీరు ఇలాగే ఇంకెన్నో సందర్భాలు కల్పించుకొని ప్రత్యేక సంచికల ద్వారా వివిధ సాహితీవేత్తల పరిచయాలు, వారితో వారి సన్నిహితుల అనుభవాలను, అనుభూతులనూ మాకూ పంచగలరని ఆశించడం అత్యాశ కాబోదని నా నమ్మకం. ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించగలరని ఆశిస్తున్నాను.

ఈ సంచికలో పూర్తయిన 'రాధాకళ్యాణం' సీరియల్ గూర్చి....ఇది చదివినంతకాలం 1980లలోని రచన చదువుతున్న భావం కలిగింది. (అపుడు 'రచన' అస్తిత్వంలోనే లేదుకదా) ఎందుకంటే ఎనభైలలో 'రాధాకళ్యాణం' లాంటి కాలక్షేపం కథలూ, సినిమాలూ, సీరియళ్ళూ విరివి. మరి ఈ సీరియల్ ప్రచురణ ద్వారా చదువరులకు పాత బంగారాన్నేమైనా పరిచయం చేయదల్చుకున్నారా, ఇంకేమైనా పరమార్థం ఉందా? ఏదేమైనా విలువ కట్టలేని 'రచన'లోని కొన్ని పేజీలైనా విలువ కోల్పోవడాన్ని అర్థం చేసుకోలేకపోతున్నాను. ఏ కొద్దిమందికో సంతోషాన్నిచ్చే ఈలాంటి ప్రచురణలు మరెంతో మందికి ఖేదకారణ మవుతాయేమోననే అనుమానం మీకు కలుగలేదా? ఈ సీరియల్ చదివినంతకాలమూ 'రచన' తిరోగమిస్తుందనే భావనే కలిగింది.

అలాగే డి.వెంకట్రామయ్యగారి ఏదైనా ఒక కథని కూడా ప్రచురించి ఉంటే ఈ ప్రత్యేక సంచికకు పూర్ణత్వం సిద్ధించి ఉండేదని నా నమ్మకం.

డా॥ ఎ. సువర్చల (కడప)

*(డి.వెంకట్రామయ్యగారి తాజాకథ 'మల్లీశ్వరి మాయమైంది' జనవరి 'రచన'లో ప్రచురించడం జరిగింది గదా!*

*– సంపాదకుడు)*

17 సం॥ల నుంచి మీ 'రచన' చదువుతున్నా. ఎప్పటికీ నిత్యనూతనంగా, వచ్చే సంచిక ఎప్పుడు వస్తుందా అనే ఆతృతలో ఎదురుచూసేలా తీర్చిదిద్దుతున్నందుకు మీకు మా హృదయపూర్వక సాహితీవందనాలు. ఎంత చదివినా, ఎన్ని కొత్త, పాత సాహితీ సౌరభాలు ఆస్వాదిస్తున్నా, ఇంకా ఈ దాహం తీరినట్టు అనిపించదు. మీ, మా ప్రతి సంచిక ఏదో ఒక ప్రత్యేక విశేషంతోకాని, విశిష్ట వ్యక్తుల పరిచయంతోకాని, అలంకరింపబడుతూ వుండటం, నిజంగా మీ సాహితీ అభిమానానికీ, అవిరళ కృషికి అద్దం పడుతూ వుంటుంది. అందుకు మీకు నా నమోవాకాలు.

ఈ రోజే నేను రు. 510/– ఎం.ఓ. ద్వారా సబ్‌స్క్రిప్షన్ పంపటం జరిగింది. ఎప్పటినుంచో చెయ్యాలని, అది ఈనాటికి ఒకగూడింది. మళ్ళీ పర్స్ అలవ్ చేసినపుడు మరికొంత.

క్రిందటినెల ఫిబ్రవరి'10 సంచిక డి.వెంకట్రామయ్యగారి ప్రత్యేక సంచిక చాలా హృదయంగమంగా వుంది. నా చాలా

చిన్న తనాన ఆయన గొంతు రేడియోలో విన్న గుర్తు కూడా వుంది. అలాటి నిరాడంబర విశిష్ట వ్యక్తుల్ని గురించి మన సంచికలో చదువుతూ వుంటే ఎంత టచింగ్‌గా వుంటుందో, నేను 'రచన' సబ్‌స్క్రైబర్ – రెగ్యులర్ రీడర్ అని చెప్పుకోవడానికి, ఫీల్ అవడానికి చాలా చాలా గర్వపడతాను. దిస్ ఈజ్ నాటెటాల్ ఫ్లాటరింగ్. నేను ఎవరికైనా 'రచన' గురించి చెప్పేటప్పుడు "The only magazine administrated by writers only" అని చాలా ప్రౌడ్‌గా చెపుతాను.

ఈ నెల సంచికలో 'వివినమూర్తి'గారి 'కథాగతం' అన్న శీర్షిక క్రింద ఆయన తెలియపరచిన విషయాలు చాలా ఆనంద పరచాయి. ఆయన పరిచయం చేస్తానన్న అంశాల గురించి ఆలోచిస్తేనే, మనసులో ఆనందం పోటెత్తుతోంది. అవన్నీ ఎప్పుడే చదివేద్దామా అన్నంత ఆతృత ఆవహిస్తోంది. వారి పని నిర్విఘ్నంగా, విజయవంతంగా జరగాలని శతధా, సహస్రాధా భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

నాకు తొందరగా బాధ్యతలు పూర్తి చేసుకుని మీలాటి పత్రిక ఆఫీసులో వాలంటరీ సర్వీస్ చేస్తూ వుండాలని కోరిక. మహా మహా సాహితీ స్రష్టల రచనల మధ్య మసలగలుగుతూ వృత్తి ధర్మం కొనసాగించటం ఒక అదృష్టం. అలాంటి సాహితీసేవ, సాహితీ వ్యవసాయం చేస్తున్న మీ అదృష్టానికి అసూయ. మీకు ఆ ఓపిక, శక్తి కలకాలం ఇవ్వాలని సదా కోరుకుంటూ.... 'రచన' మాసపత్రిక తన సాహితీ సౌరభాలను ఎల్లకాలం, కలకాలం గుభాళింపజేస్తూనే వుండాలని ఆశించే....

సదా మీ సాహిత్యాభిమాని

డి.జగదీశ్వరి (ఏలూరు)

ఒక మాస పత్రిక సంచిక విడుదలయింది. ఆ మాస పత్రికకు సమీక్ష ఈ వ్యాసం. మాస పత్రికల సంచికలకు సమీక్షా! అని ముక్కున వేలేసుకునేవారికి ఒక్కటె జవాబు. ఇది అట్లాంటి ఇట్లాంటి మాస పత్రిక కాదు. వ్యాపార ప్రకటనల మధ్య అక్కడక్కడ సినిమా బొమ్మలు, కథల్లాంటివి ఇరికించి, డబ్బులు దండుకోవ టమే పరమావధిగా నడపబడుతున్న పత్రిక కాదు. ఇది 'రచన' మాస పత్రిక. ఈ పత్రికను నేను అడపా దడపా చదువుతున్నప్ప టికీ, అట్టనుంచి–అట్టవరకు చదివినది ఈ మే నెల 2010 సంవత్సరపు సంచిక. కారణం? ఈ నెల 'రచన' ప్రత్యేక సంచిక కావటమే. ప్రత్యేక సంచికా? అదేమిటి!! ఎప్పుడూ వినలేదే! అవును వినలేదు. ఈ మధ్య కాలంలో ఒక పత్రిక ప్రత్యేక సంచిక వేయటం వంటి 'సాహిత్య సంఘటన' అరుదు, కాదు కాదు అసలు జరగలేదు.

ధారావాహికల సమీక్షలు అన్నీ కూడ బాగున్నాయి. ఇప్పటి వరకూ చదవని వారికి కూడ ఆసక్తి కలిగించే విధంగా ఉన్నాయి. మొత్తం మీద చొక్కాపు వెంకటరమణగారు 'ముగ్గురు మాంత్రి కులు' ధారావాహిక మీద వ్రాసిన సమీక్ష కొత్త పుంతలలో సాగింది. నలుగురూ నడిచిన దారినే కాకుండా కొత్త పద్ధతిలో వ్రాసి సమీక్షకు మంచి వన్నె తీసుకువచ్చారు.

ముఖచిత్రం దాసరి వారి ఫోటోకు బదులు బొమ్మ గీయించా లని నిర్ణయించినప్పుడు ఆ బొమ్మ దాసరివారి మధ్య వయస్సు లోది అయ్యి ఉంటే బాగుండేది. అంతే కాకుండా, ఆయన బొమ్మను వారు వ్రాసిన అనేక కథలలోని ప్రదేశం బాక్‌గ్రౌండ్‌గా ఉంచి ఆయన పాత్రలలో ముఖ్యమైనవి ఆయన చుట్టూ చేరి ఆయనను ఆనందంగా చూస్తున్నట్టుగా వేసి ఉంటే ? మరీ గొంతెమ్మ కోరిక అంటారా? అవును అంతే మరి! చేసే వాళ్ళు ఉంటే చెప్పే వాళ్లకు తక్కువ లేదుకదా మరి!!!

దాసరి ఉత్తరాల నుండి కొన్ని విషయాలు, వ్యాఖ్యలు :

*'.........నా కూతుర్ని చూడాలని, చాతనైతే వాళ్ళందరి సుఖం కోసం, ఏ త్యాగమైనా, ఆఖరికి గడ్డయినా తిని నాలుగు డబ్బులు కూడబెట్టాలని ఉంది..............ఎన్నిసార్లు నా కూతురి కోసం నేను కళ్ళనీళ్ళు పెట్టుకున్నానో నేను వ్రాయలేను.....' (1950 లలో)*

*ఎవరి అనుభవాలు ఇచ్చిన జ్ఞానం వాళ్ళ వాళ్ళ సొత్తుగా ఉంటుంది. దానికి జమా ఖర్చులు ఇంకెవరైనా వేయాలంటే చాలా వింతగా ఉంటుంది..... (1950 లలో)*

*కొత్త సీరియల్ వ్రాయటం తలకు మించిన పని అని ... .......(1988లో)*

*నా అంచనా ఏ నాటికీ తెలుగు చందమామ ప్రాభవం ప్రాముఖ్యతా తగ్గదని...ఎవరూ చందమామ ధోరణిలో ఉండే పత్రిక ప్రాభించక పోవటం గమనించదగిన సంగతి. ఆంధ్రప్రభ వాళ్ళు పిల్లల పత్రిక అంటూ ప్రారంభించి చేతులు కడిగేసు కున్నారు. ఈ ఇంగ్లీషు పత్రికలూ అవీ, వాటి లోకం వేరు. (2007 లో)*

*డెబ్భై డెబ్భై ఐదేళ్ళ తర్వాత రచనలు చేసిన మంచి రచయిత ఉన్నట్లు దాఖలాలు లేవు. మరి నేనూ ఆ కోవకు చెందినవాడినే కనక, ఎనభై దాటాక వ్రాయగలనో లేదో.....ఈ 26 తరువాత పరీక్షించు కోవాలి. టేబుల్ వగైరా సర్దుతున్నాను. (25-01-2008 న)*

అనామకంగా ఉన్న ఒక చక్కటి రచయిత గురంచి ఎంతో శ్రద్ధతో ఒక ప్రత్యేక సంచిక వేసిన 'ఋఅచన' శాయిగారికి 'చందమామ' అభిమానులందరి తరఫునా కృతజ్ఞతలు.

– శివరామప్రసాదు కప్పగంతు (బెంగుళూరు)

❖

ప్రత్యేక రచన



# చెట్టెక్కిన బేతాళుడు

దాసరి సుబ్రహ్మణ్యంగారు చనిపోయారు.

అంటే 'ఆయన తన శరీరాన్ని వదలిపెట్టి వెళ్ళిపోయారు' – ఈ వాక్యాన్ని సుబ్రహ్మణ్యంగారు ఒప్పుకోరు.

'శరీరాన్ని వదిలిపెట్టి వెళ్ళిపోవడమేమిటండీ? 'ఆత్మ' దేహాన్ని పరిత్యజించి వెళ్ళిపోయిందనా? నాన్సెన్స్ కృష్ణమూర్తిగారూ... దీన్ని నేనొప్పుకోను' అంటారు.

సుబ్రహ్మణ్యంగారు పరమాత్మను ఒప్పుకోరు. పరలోకాలను ఒప్పుకోరు. అతీత శక్తుల్ని అసలు నమ్మరు. ధనికొండ హనుమంత రావుగారు వారికి జోడీ. ఇద్దరూ ఒకే మాట మాట్లాడేవారు. సరదాగా ఉండేవారు. మాటమాటనూ చమత్కరించడం ఇద్దరికీ సహజంగా అబ్బిన విద్య.

శనివారాలు, ఆదివారాలు – ఇంకేవైనా సెలవు రోజులు వస్తే నేను మధ్యాహ్నం పన్నెండు లోపల సుబ్రహ్మణ్యంగారి ఇంటి దగ్గరికి వెళ్ళాలి. పది నిమిషాలు ఆలస్యమైనా రోడ్డుమీది కొచ్చి నడుం మీద ఒక చెయ్యిపెట్టి, ఇంకో చేత్తో సిగరెట్టు కాలుస్తూ నేను అలవాటుగా వచ్చే వైపు చూస్తుండేవాడు. సిగరెట్టు కాల్చడంలోనూ ఆయన ప్రత్యేకత ఆయనదే! సిగరెట్టు ఉన్న చేత్తో చిటికె వేస్తూ నుసిని రాల్చేవారు.

నేను దగ్గరికి రాగానే టైం చూసుకుంటూ 'వెళ్దామా?' అనే వాడు. ఇద్దరం కలసి సుబ్రహ్మణ్యంగారి ఇంటి నుండి ఒకటిన్నర ఫర్లాంగు దూరం నడిచేవాళ్ళం. ఒక కాంప్లెక్స్ ముందు ఆగే వాళ్ళం. అక్కడ గేటు బయట ఒక కారు ఆగి ఉండేది. లోపలివైపు పరీక్షకు వెళ్ళే విద్యార్థిలాగా ఒకతను జేబులో పట్టేంత చిన్న పుస్తకాన్ని పట్టుకొని పేజీలు తిరగేస్తూ ఉండేవాడు. ఆయన పేరు కె.ఆర్.వి. భక్త. ఆ కాలంలో నంబర్‌వన్ స్టిల్‌ఫోటోగ్రాఫర్. భక్త అటూ యిటూ పచార్లు చేస్తూ పఠించే శాస్త్రం పేరు 'అశ్వ శాస్త్రం'. అంటే మేం ముగ్గురమూ కార్లోవెళ్ళి ఉద్ధరించేది గిండీ రేస్‌కోర్స్‌లో తిండిలేక బలహీనమై, ఇంకాస్సేపట్లో ఛస్తాం అని దీనంగా చూసే గుఱ్ఱాలపైన పందెం కాయడం.

ఖచ్చితంగా గుఱ్ఱాలపైన ఎక్కువ దయాదాక్షిణ్యాలు ఉన్నది భక్తగారికే ! రోజుకు వెయ్యి రూపాయల పైన సమర్పించేవాడు. నెక్స్‌ట్ సుబ్రహ్మణ్యంగారు – రెండు, మూడు వందలు. నా సంగతి యాభై రూపాయల ప్రాంతంలో. నాకు గుర్తున్నంతవరకూ భక్తగారు నెలకు నాలుగైదు రోజులు మూడు వేలో, నాలుగు వేలో సంపాదించేవారు. ఆయన ఆనందంలో ఊగిపోతుంటే సుబ్రహ్మణ్యంగారు 'మిగిలిన రోజులు పోగొట్టుకొన్నదాని సంగతేమిటి?' అనేవారు. ఈయన భక్తగారికంటె మెరుగు. రెండు మూడు రోజుల్లో ఒకరోజైనా ఆరేడు వందలు సంపాదించేవారు. నాకు మాత్రం డబ్బు పోదు, రాదు. అమావాస్యకో, పౌర్ణానికో ఒకమారు మూడో నాలుగో వంద రూపాయల నోట్లు జేబులోకి చేరేవి.

ఇదంతా 1974–81 మధ్య జరిగిన వృత్తాంతం.

1974లోనే అనుకొంటా – నేను విజయబాపినీడు దగ్గర 'బొమ్మరిల్లు' పత్రికకు సబ్‌ఎడిటర్‌గా చేరాను. జీతం రెండు వందలు. మూడో నెలో, నాలుగో నెలో నా జీతం 350 రూపాయలకి పెరిగింది. 'సబ్ ఎడిటర్' అనే పదం పేరుకు మాత్రమే. కొత్త కొత్త శీర్షికలను ప్రవేశ పెట్టడం, వచ్చిన కథల్ని తిరగ రాయడం, అవసరమైతే కొత్త కథలు రాయడం, ఉత్తరాలు చదవడం, ప్రూఫులు దిద్దడం, ప్రింటింగ్ పర్యవేక్షణ చేయడం – (థాంక్స్ బాపినీడుగారూ! మీ దగ్గర ఒక సంవత్సరం పనిచేసిన వాడెవడూ జీవితంలో ఫెయిల్ కాదు) – ఇవన్నీ ఉద్యోగంలో

(మిగతా భాగం పత్రికలో చదవండి)

నాయుని కృష్ణమూర్తి

# శ్రీ
# వేటూరి సుందరరామమూర్తి గారికి
# శ్రద్ధాంజలి!

దివి నుండి భువికి
29-01-1936




భువి నుండి దివికి
22-05-2010

# కొన్ని జ్ఞాపకాలు....

**కొం**దరు వ్యక్తులతో అయిన తొలి పరిచయాలు అలా మనో ఫలకంలో ముద్రించుకుపోతాయి. ఎన్నేళ్లు గడిచినా వారు తలపుకు రాగానే ఆ నాటి వారి రూపమే, సాహచర్యమే గుర్తుకొస్తుంటాయి. దానికి 'రీజనింగ్' అంటూ ఉండదు. అదంతే! అలాంటి వారిలో వేటూరి సుందరరామమూర్తిగారొకరు.

1963లోనో, 1964లోనో మిత్రుడు చంద్ర ద్వారా ఆయన పరిచయం కలిగింది. అప్పుడాయన *'ఆంధ్రజనత'* దినపత్రికలో పనిచేసేవారు. ఎప్పుడూ బుష్‌షర్టుతో, సౌమ్యవదనంతో వేటూరిగారు – వయస్సులో ఎనిమిదేళ్లు చిన్నయినా – మమ్మల్ని ఆప్యాయంగా పలరిస్తూ చాలా విషయాలు చెబుతుండేవారు. దానికి వేదిక – *'ఆంధ్రజనత'* ఆఫీసు కెదురుగా ఉన్న *'బసంత్'* టాకీస్ క్యాంటీన్. అందులో ఎన్నోసార్లు టుబైత్రీ చాయ్‌లు తాగుతూ గడపడం ఇప్పటికీ ఓ మరపురాని గుర్తు! ఆ తర్వాతి కాలంలో ఆయన తలపుకు వస్తే ఆ సమావేశాల్లోని అప్పటి ఆయన రూపమే మనసులో మెదులు తూంటుంది ఎల్లప్పుడూ!

ఆయన పూర్తిస్థాయి సంపాదకుడయింతర్వాత *'ఆంధ్రజనత'* ప్లవంగ ఉగాది (1967) సంచికను భారీ ఎత్తున తేవాలని సంకల్పించేరు. 64...48...పేజీలు అనుకుని చివరికి 24 పేజీలతో (వెల:50 పైసలు) వెలువరించేరు. ఇప్పట్లా పేజీలను ఎక్కువగా చూపడానికి టాబ్లాయిడ్స్ వేసే సంస్కృతి లేదప్పుడు. అప్పుడు హేండ్ కంపోజింగ్, క్రెడిల్ మిషిన్లతో రంగుల్లో ఆ సంచిక రావడం నిజంగా ఆ రోజుల్లో సంచలనమే! మంచి వ్యాసాలు, కవితలు, కథలతో ఒక సాహిత్య సంచికగా వెలువడింది. అది తయారులో ఉన్నప్పుడోరోజు అన్నీ భారీ కథలే ఉన్నాయి – చిన్న సరదా కథలుంటే బావుణ్ణన్నారు ఆయన. ఆ రోజుల్లో టుమ్రీ కథలు విరివిగా రాసేవాణ్ని. ఓ చిన్న ప్రేమ కథను ఇస్తే బావుందంటూ ప్రచురించేరు. అప్పుడు మహా గొప్పగా అన్పించింది. ఈ ప్రస్తావన తేవడానికి కారణం ఉంది.

ఆ కథాక్రమం......

ఉద్యోగరీత్యా హైదరాబాద్ వదిలి వెళ్లడం, వేటూరివారు పత్రికారంగం విడిచి సినిమా రంగానికి వెళ్లిపోవడంతో చాలా చాలా ఏళ్లు మళ్లీ ఆయనతో సంబంధం ఏర్పడలేదు.

అలాంటిది ఓ రోజు ఆయన ఫోన్ చేసేరు – 'పత్రికను బాగా తెస్తున్నారు, నాకు *'రచన'* ప్రతీనెలా కావా'లంటూ.

*ఆశ్చర్యం! ఆనందం!!*

అంత గొప్ప మహాపండితుడికి, పాత్రికేయునికి – మీదు మిక్కిలి గొప్ప సినీ రచయితకి *'రచన'* నచ్చడం....

నేను ఫలానా అంటూ *'ఆంధ్రజనత'* రోజులు గుర్తు చేస్తే 'ఆఁ ... నువ్వా' అన్నారు. అదీ ఆయన జ్ఞాపకశక్తి! 'మరి మీరంటారేంటి సార్' అంటే, 'ఇప్పుడు మీరు ఒక మంచి పత్రికకు సంపాదకులు – మీరు తప్పనిసరి' అన్నారు. అదీ ఆయన వ్యక్తిత్వం, సంస్కారం!

ఈ సంగతి చెబ్తే చంద్ర చాలా సంతోషించేడు.

ఆ తర్వాత వేటూరిగారి *'కిమ్? అస్తిమాలా!'* (*'తరుణ'* మాస పత్రిక – మార్చి, 1974) నా దగ్గిరున్నదనీ, అది మళ్లీ ప్రచురించాలనుకుంటున్నాననీ అనుమతి అడిగితే ఆయన చాలా సంతోషించి, 'ఓసారి దాన్ని పంపండి – అప్పుడు అచ్చుతప్పులేమైనా దొర్లిఉంటే సవరిస్తాను' అన్నారు. అలాగే కొన్ని ముద్రారాక్షసాల్ని సవరించి పంపేరు. అక్టోబరు, 2002 *'రచన'*లో ఆ కథ ప్రచురింపబడింది. తర్వాత ఓ నెల గడవక ముందే వేటూరివారు ఫోన్ చేసి, 'నా పాత కథ మళ్లీ చదువుకున్న తర్వాత మళ్లీ సరదా పుట్టి ఓ కొత్త కథ రాశాను – ఇన్నాళ్లకి...ఇన్నేళ్లకి. *'రచన'*లో వేస్తారుగా' అన్నారు. మహాప్రసాదం అంటూ 2003 సంక్రాంతి ప్రత్యేక సంచికలో ప్రచురించేను – చంద్ర విలక్షణంగా, సలక్షణంగా వేసిన బొమ్మతో. ప్రచురణ తర్వాత ఆ కథను తప్పుల్లేకుండా వేసినందుకు అభినందించేరు కూడా!

వేటూరిగారి సంపాదకత్వంలో *'ఆంధ్రజనత'*లో నా కథ ప్రచురింపబడడమూ, నా సంపాదకత్వంలోని *'రచన'*లో ఆయన కథ ప్రచురింపబడడమూ యాదృచ్ఛికమే కాదు – ఓ గొప్ప మధురానుభూతి కూడాను!

ఆ తర్వాతోసారి ఆయన *'జీవనరాగం'* నవల ప్రస్తావన వచ్చినప్పుడు, 'అదికూడా ప్రచురించకూడదా – అప్పుడు మరో కొత్త నవల రాస్తానేమో' అన్నారు. 'తప్పకుండా' అని అన్నానేగానీ చాలా తాత్సారంచేస్తూ వచ్చేను. ఎందుకంటే ఆ నవల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో (11-11-59 నుంచి 23-12-59) ప్రచురింపబడినప్పుడు బాపుగారు అద్భుతమైన బొమ్మలు వేసేరు. వాటిని సంపాదించే వేటలో జరిగిన జాప్యం అది. అవి దొరికే అవకాశం రెండుచోట్ల ఉందని తెలిసి మొన్న జనవరిలో ఆయనతో చెప్తే చాలా సంతోషించేరు. 'మీకా బొమ్మలంటే అంతిష్టమా' అనీ అన్నారు.

నిజానికి *'జీవనరాగం'* పుస్తకం నా దగ్గిర ఉంది. ఆ విషయం ఆయన కెప్పుడో చెప్పేను కూడా! దాన్నాయన సొంత ప్రచురణ సంస్థ *'సుందర ప్రచురణలు'* తరపున 1970లో ప్రచురించేరు. దానికి ముందు *'చందవోలు రాణి'* (విశ్వనాథ సత్యనారాయణ) ప్రచురించి గురుభక్తిని చాటుకున్నారు. *'జీవనరాగం'* ఈ నెలో వచ్చే నెలో ప్రారంభిద్దామనుకున్నాను. కాని ఇంతలో... ఇదో అసంతృప్తి!

మరోటి – *'ఆంధ్రజనత'* ఉగాది సంచిక (1964) ఇస్తే జిరాక్స్ తీయించుకుంటానన్నారు. ఆ సంచికంటే ఆయనకంత యిష్టం అని అప్పుడు తెలిసింది. తొలిచూలు బిడ్డ తల్లికి మరీ మక్కువ అని అంటారందుకనేనేమో! నా దగ్గిర ఆ సంచిక దొరక్క ఆయన ఆ చిన్న కోర్కెని తీర్చలేకపోయేను. అది మరో అసంతృప్తి!

నాలుగు నెలల క్రితం *'రచన'* తన విశిష్ట చందాదారులలో ఒకరైన దాసరి సుబ్రహ్మణ్యంగారిని కోల్పోయింది. ఇప్పుడు మరొకర్ని పోగొట్టుకుంది.

వేటూరిగారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తున్నాను.

# అలనాటి 'ఆంధ్ర జనత' సహచరుడు

అయన భేషజం, కపటం తెలియని అమృతహృదయుడు.

ఆయన మహాపండితుడు.

ఆయన ఏకసంథగ్రాహి.

ప్రకాశం, నెహ్రూ లాంటి ప్రసిద్ధుల ప్రసంగాలను అక్షరం పొల్లుపోకుండా అక్షరీకరించేవాడు.
వాటిని మిగతా పత్రికలవారు ప్రామాణికంగా తీసుకునేవారు.
ఆయన పత్రికారంగంలో స్థిరపడి ఉంటే గొప్ప సంపాదకుడిగా రాణించి ఉండేవాడు.
1960లో శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావుగారు సంపాదకుడుగా ఉన్నప్పుడు
'ఆంధ్రజనత' దినపత్రికలో చేరారు.
నేనప్పుడు న్యూస్ ఎడిటర్.
ఆయన సబ్ ఎడిటర్.
కొంతకాలం తర్వాత అదే పత్రికకు పూర్తిస్థాయి సంపాదకుడుగా వచ్చారు.
రాగానే ఆయన చేసిన మొదటి పని నా జీతం పెంచి, ప్రమోషన్ ఇవ్వడం.
"అన్ని బాధ్యతలూ నీవే" అన్నారు.
పగలంతా పనుల మీద బయట తిరిగివచ్చి నిమిషాల్లో సంపాదకీయం వ్రాసేవారు.
'ఆంధ్రప్రభ'లో 'సభాపర్వం' శీర్షిక క్రింద 'అసెంబ్లీ విశేషాలు' రాసేవారు.
వాటిని పాఠకులు విపరీతంగా చదివేవారు. అందుకు –
రాజకీయ నాయకులూ మినహాయింపు కాదు. వారూ అంతే ఉత్సుకతతో చదివేవారు.
'ఆంధ్రజనత'కు రాజీనామా చేసి వెళ్లిపోతూ నాకు పత్రికా రచయితగా
మంచి భవిష్యత్తు ఉంటుందంటూ నాలుగు పేజీల ఉత్తరం రాశారు.

అదొక గొప్ప తీపిగుర్తు!

ఎం. రాజేంద్ర

# వేటూరి
## పాట విశేషం - కీర్తి సశేషం!

సినిమా పాటలో సాహిత్య విలువల కోసం వెదకడం అనవసరం. కవిత్వ ప్రమాణాల కోసం అన్వేషించడం అవివేకం. ప్రేక్షకుల్నీ శ్రోతల్నీ ఆకర్షించి ఆకట్టుకోవడమొక్కటే సినిమా పాట ప్రయోజనం – పరమావధి కూడా!

అయితే – అణుమాత్రం అవకాశం దొరికినా కూడా ఆ పరిమిత పరిధిలోనే అపరిమితమైన ప్రతిభ కనబర్చి, ప్రతిమాటకీ సాహితీ సోయగాలు దిద్ది, పాట మొత్తం కవితా పరిమళాలు నింపిన మహానుభావులు మనకున్నారు.



అలనాడు కృష్ణశాస్త్రి, రామకృష్ణశాస్త్రి, అటు పిమ్మట శ్రీశ్రీ, ఆరుద్ర, ఆత్రేయ – ఆ వెనక దాశరథి, నారాయణరెడ్డి, సీతారామ శాస్త్రి వంటి సత్కవుల వరుసలో చివరి వారిద్దరూ మినహా మిగతా అందరూ కీర్తిశేషులు. ఈ జాబితాలో కాస్త ముందుగానే చేర్చవలసిన మరో మంచికవి వేటూరి సుందర రామమూర్తి. ఈయనా ఇప్పుడు కీర్తిశేషుడైనాడు. సుమారు మూడున్నర దశాబ్దాల పాటు ఈయన చేతిలో సకల విధాల సయ్యాటలాడిన తెలుగు సినిమా పాట తెల్లబోయింది. ఆట ఆగిపోయింది. పాట మూగబోయింది.

తెలుగు సినిమా మాటలూ, పాటలూ నేర్చి దాదాపు ఎనభై సంవత్సరాలవుతోంది. ఈ ఎనభయ్యేళ్ళలో వచ్చిన ఎన్నో వేల పాటల్లో మాటవరసకి మన్నికైనవి, అన్నివిధాలా ఎన్నికైనవీ ఒక వంద పాటలు తీసుకుంటే – వాటిలో కనీసం పది పాటలు వేటూరి రాసినవై వుంటాయి. ఆ విధంగా ఆయన కీర్తి సర్వదా సశేషం.

❖ ❖ ❖

సన్మానాలూ, సత్కారాలూ, ప్రయిజులూ, అవార్డులూ ప్రతిభకి నిదర్శనాలు కావు, సామర్థ్యాన్ని సరితూచగల తూనిక రాళ్ళూ కావు. అయితే ఒక వ్యక్తి తాను ఎంచుకున్న రంగంలో పది కాలాల పాటు పనిచేసినప్పుడు, ఆ పనిలో తన ప్రతిభా సామర్థ్యాలు నిరూపించుకున్నప్పుడు ఇటువంటివి ఆ ప్రస్థానంలో ప్రోత్సాహకాలుగా పనికొస్తాయి. ఆ ప్రయాణంలో మైలురాళ్ళుగా నిలబడతాయి. వేటూరి పాటలకి ఒకటి కాదు, రెండు కాదు – ఏకంగా ఎనిమిదిమార్లు నంది అవార్డులు లభించాయి. వాటిలో మొట్టమొదటి అవార్డు 1978లో వచ్చిన 'పంతులమ్మ' చిత్రంలోని 'మానసవీణా మధుగీతం, మన సంసారం సంగీతం' – అన్న మధుర గీతానికి లభించింది. 'పంతులమ్మ' సినిమాలో ఒక పద్యమూ (శ్రీశ్రీ), ఒక పాటా (ఆరుద్ర) మినహా మిగతా పాటలన్నీ వేటూరి రాసినవే. ఆ సినిమా ఆ రోజుల్లో అంతగా ఆడలేదుగాని, పాటలు మాత్రం మ్యూజికల్ హిట్స్‌గా సినీ సంగీత ప్రియులకి ఇప్పటికీ గుర్తుండిపోయాయి. సింగీతం

(మిగతా భాగం పత్రికలో చదవండి)

డి. వెంకట్రామయ్య

తెలుగు సినిమా పాటకు డమరుకం వేటూరి. దాదాపు మూడు దశాబ్దాలుగా సినిమా పాటను సకల రసాలతో శోభాయమానం చేసి తెలుగు నేల నలుచెరగులా పదాల ప్రవాహాల్ని పరుగులెత్తించిన వేటూరి జంత్రగాత్రముల లయలలో తారాడి, నాట్యవిలాసాలలో నాద వినోదాలు గుప్పించి పాటల ప్రియుల పెదాలపై తీయగా, పుల్లగా, వెచ్చగా అల్లరి చేస్తున్న ఘనుడు. మిన్నేటి సూరీడు రాకతో పల్లె కోనేటి తామర్లలో పూసిన ఆనందాన్ని, ఆరేసుకోబోయి పారేసుకున్న కలికితనపు ఒయ్యారాల్నీ, ఎడారిలో కోయిలల విరహాలాపనలను వేనవేలుగా వర్షిస్తూ తెలుగు మనసుల్ని పెనవేస్తున్నారు. సరస సుందర పాటల మూర్తి వేటూరి చినుకులా రాలి నదులుగా సాగి వరదలై పోయి కడలిలా పాటలను వెల్లువెత్తిస్తున్న....

జి. కేశవరాజ్



# శారద రాత్రుల శ్రావణ మేఘం

■ పసునూరు శ్రీధర్‌బాబు

ఉదయాన్నే నిద్రలేచి రేడియో పెట్టినా లేదా పాటల చానల్స్ టీవీ మీట నొక్కినా, పోనీ బాత్‌రూమ్‌లో కూనిరాగం తీయబోయినా, బయటకు వెళితే ఏ వీధి మలుపులోంచో లేక పెళ్ళి మండపాల నుంచో, గోధూళి వేళల్లో ఆలయాల వాకిళ్ళలోంచో, మరెక్కడి నుంచో వేటూరి సుందరరామమూర్తి పాట తెలుగువాడికి తారసపడకుండా ఉండదు. పాట సినిమా పాటగా సర్వవ్యాప్తమైన తెలుగునాట వేటూరి పదవాహిని గళగళంలో డోలలూగుతూనే ఉంది. తాజా టీనేజీ తరం రామా చిలకమ్మా ప్రేమా మొలకమ్మా... అంటూ సందడి చేస్తుంటే, నిన్నటి తరం మౌనమేలనోయి ఈ మరపురాని రేయి అని తలచుకుంటూ ఎదలో వెన్నెలను నింపుకుంటుంది. లేదంటే, ఆకుచాటు పిందె తడిసె కోక మాటు పిల్ల తడిసె... అంటూ శృంగార వర్షంలో తడిసిపోతుంటుంది. పాట ఎన్ని విధాలుగా ఉంటుందో వేటూరి పాట అన్ని గారాలు, సయగారాలు పోయింది. వయోస్థాయీ భేదాలు లేకుండా ఆయన పాట తరాల మీదుగా వెన్నెల్లో గోదారిలా పరవళ్ళు తొక్కుతూనే ఉంది. ఏకాంతవేళలో పాటల ప్రియులకు ఏకాంత సేవలందిస్తూనే ఉంది.

"పాట నాకు ప్రాణం. పాట లేనిదే నేను లేను. పాట నా ప్రవృత్తి, వృత్తి. నేను పాటలు రాయడం తప్ప మరేమీ చేయలేను" అని ఆర్తితో చెప్పే వేటూరి మాటల్లో పాట చిగురేసి మొగ్గ తొడిగి పూవై పూసిన వికాసమంతా సాధికారికంగా జాలువారుతుంది. గంభీరమైన ముఖవర్చస్సు, సాధువులాంటి సంభాషణా శైలి, కలువల కోనేరు లాంటి తడి తడి నయనాలు వెరసి పాటల్ని వర్షించే మేఘంలా ఉంటారాయన. అందనంత ఎత్తులో ఉన్నట్లు కనిపిస్తారు. అందర్నీ వినమ్రంగా పలకరిస్తారు. పాట మాటెత్తితే వెల్లువైపోతారు. దేహాత్మల సంగమ శ్రుతిలో పల్లవిస్తారు. అంతేకానీ, లయబద్ధమైన జీవితం మీద నమ్మకం పెంచుకున్నట్లుగా మాత్రం కనిపించరు. ఆయనే అప్పుడెప్పుడో చిన్నప్పుడు కళాశాలలో గురువుగా ఉన్న విశ్వనాథ సత్యనారాయణ ప్రతిభావ్యుత్పత్తులకు అప్రతిభుడై, ఆయనలాగా తానూ రాయాలని తపించి, '....సర్వానంద శర్వప్రియ/ భ్రమరీ జన్మమునెత్తలేక ఇట భూ/భారంబుగా మానుష/ క్రమముం బొందితి

(ఇండియా టుడే : వార్షిక సాహిత్య సంచిక – 2002 : సౌజన్యంతో)

(మిగతా భాగం పత్రికలో చదవండి)




*శ్రీ వేటూరి సుందరరామమూర్తిగారు పూర్తిస్థాయిలో 'ఆంధ్రజనత' దినపత్రిక సంపాదకునిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కలర్‌లో వెలువరించిన భారీ (అప్పట్లో) ఉగాది ప్రత్యేక సంచికలో ప్రచురింపబడిన 'రచన' సంపాదకుని చిన్న కొసమెరుపు ప్రేమకథ!*

'**నా**లుగు పది – ఇవాళ ఇంత ఆలస్యమైందేమా!' అనుకున్నాడు రామచంద్ర ఎలక్ట్రిక్ పోల్‌ను ఆనుకుని.

అతను చేరగిలబడ్డ ఎలెక్ట్రిక్ పోల్‌కు ఎదురుగ్గా ఒక బ్యాంకు ఉంది. దానిమీదే అతని దృష్టి వాలి ఉంది. బ్యాంకు మెట్లు దిగి వచ్చే వ్యక్తులందరినీ అతను చూస్తూనే ఉన్నాడు.

శని, ఆదివారాలు తప్ప మిగతా రోజుల్లో రామచంద్రకి మధ్యాహ్నం వేళ బ్యాంకు ముందే డ్యూటీ! చాలా రోజులుగా ఎలెక్ట్రిక్ పోల్‌కు జారగిలబడి, అతనిట్లా తపస్సు చేస్తున్నాడు. బ్యాంకుకూ, ఎలెక్ట్రిక్ పోల్‌కూ మధ్య ఉన్న రోడ్డు మీద కదలాడే జనాభా అతన్ని గమ్మత్తుగా చూస్తూ ఉండడం ఒక్కోసారి బాధ కలిగించినా, సాయం సమయంలో ముఖమండలం కందగడ్డయి కూడా, పౌరుషం వీడని సూర్యుడు పరుషం చూపించినా, అతనెన్నడూ ఆ ఎలెక్ట్రిక్ పోల్‌ను విడిచిపెట్టలేదు. హోరున వర్షం కురుస్తున్నా, గొడుగు వేసుకుని ఎదురు చూచాడేగాని బ్యాంకు పనిరోజున ఏ ఒక్కరోజు అతను ఆమె దర్శనభాగ్యాన్ని పోగొట్టుకోలేదు.

"తుమ్ అగర్ ముఝ్‌కో న చాహేతో కొయీ బాత్ నహీ, మగర్ తుమ్ కిసీ ఔర్‌కో చాహేతో ముష్‌కిల్ హోగీ' అని పాడుకుంటూ పోతున్న పధ్నాలుగేళ్ళ కుర్రాణ్ణి ఎదురుగ్గా రోడ్డు మీద చూడ్డంతో రామచంద్ర ఆలోచనలు తాను చిన్నప్పుడు రామనాధం మాష్టారి దగ్గర ప్రయివేటు చదువుకున్న రోజుల మీదకు మళ్లేయి.

ఓసారి ఈ కుర్రాడిలాగే తానూ 'జగమే మాయా....బ్రతుకే మాయా....' అని పాడుకుంటూండగా విన్న మాష్టారు, "ఏమిరా రామూ! నిన్న ప్రయివేటుకు ఎగనామం పెట్టి 'దేవదాసు' సినిమా చూశావట్రా!" అని చెవి అందుకోబోయారు.

నిజానికి తను అక్కావాళ్ళతో కలిసే ఆ సినీమా కెళ్ళేడు. అయినా భయంతో, "లేదు మాష్టారూ! వెళ్ళలేదు ఒట్టు" అన్నాడు తను.

కళ్ళ ముందు ఒక్కసారిగా మేఘాలను పారద్రోలినట్లు బస్ వెళ్ళిపోవడంతో ఆలోచనలు అక్కడితో ఆగిపోయాయి. బ్యాంకు



మెట్ల వెంపు చూసి నిరాశ ఎదురు కాగానే దిక్కుతోచక అటూ యిటూ చూడడంతో ఓ ప్రక్కగా 'మూగమనసులు' సినిమా పోస్టరు కనిపించడమూ, అందుమీదట ఆలోచనలు దాని మీదకు మళ్ళడమూ జరిగింది. వర్షం కురుస్తుంటే కథానాయకి ఉరుముకు భయపడి కథానాయకుని కౌగలించుకునే దృశ్యం కళ్ళ ముందు కన్పడగానే రామచంద్రకి ఒంట్లోకి వెచ్చటి ఆవిర్లు వొచ్చాయి. బ్యాంకులోని అమ్మాయిని ఆ సీన్లో ఊహించుకుని, తను హీరో

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.